ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.08.01.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఈ రోజు నుండి ప్రారంభమవుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. కేంద్ర ప్రభుత్వం 2027 భారత జనాభా లెక్కల మొదటి దశకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేసింది.
3. యునైటెడ్ నేషన్స్ జనాభా సంస్థతో సహా పలు అంతర్జాతీయ సంస్థల నుండి వైదొలగుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
4. రాజస్థాన్, హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఢిల్లీలో ఈరోజు దట్టమైన పొగమంచు కమ్ముకుంటుందని పేర్కొంటూ.. భారత వాతావరణ శాఖ నారింజ రంగు హెచ్చరిక జారీ చేసింది.

---------------------------

**PM SOMNATH SWABHIMAN PARV**

సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఈ రోజు నుండి ప్రారంభమవుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 1026లో సోమనాథ్‌పై మొదటి దాడి జరిగినప్పటి నుండి 2026వ సంవత్సరానికి వెయ్యి సంవత్సరాలు పూర్తవుతాయి. 1951లో అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో పునర్నిర్మించిన సోమనాథ్ ఆలయ ద్వారాలు తెరిచిన చారిత్రాత్మక వేడుకకు ఈ సంవత్సరంతో 75 ఏళ్లు పూర్తవుతాయని మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ప్రధానమంత్రి సోమనాథ్‌కు తాను గతంలో చేసిన పర్యటనలకు సంబంధించిన కొన్ని చిత్రాలను కూడా పంచుకున్నారు. ఈ నేపథ్యంలో తమ అనుభవాలను పంచుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

**NSD**

------------------------

**CENSUS 2027**

కేంద్ర ప్రభుత్వం 2027 భారత జనాభా లెక్కల మొదటి దశకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేసింది. తొలి దశలో ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబరు 30 వరకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో గృహాలు, నిర్మాణాల జాబితాల తయారీ, వాటి నమోదు ప్రక్రియను చేపడతారని కేంద్ర హోంశాఖ తెలిపింది. తొలుత 30 రోజుల పాటు అన్ని గృహాలు, నిర్మాణాల జాబితాను తయారు చేస్తారు. అనంతరం ప్రతి ఇంటికీ వెళ్లి ఏ తరహా నిర్మాణం, వంట గది, స్నానాల గది తదితర సదుపాయాల వివరాలను నమోదు చేస్తారు. ఈ దఫా కొత్తగా స్వీయ గణన నమోదు అవకాశాన్ని కూడా కల్పిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 1న తొలి దశ ప్రారంభానికి 15 రోజులు ముందుగా దీనిని చేపడతారు. ఇందుకోసం ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ఈ దఫా జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో, ఫోన్ యాప్‌ల ద్వారా జరగనుంది. 30 లక్షల మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు ఈ విధుల్లో పాల్గొంటారు. గత నెల 12న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో జనాభా లెక్కల సేకరణకు సుమారు 11 వేల 718 కోట్లకు పైగా రూపాయల కేటాయింపునకు ఆమోదం తెలిపారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ గతేడాది ఏప్రిల్ 30న జరిగిన సమావేశంలో జనాభా లెక్కల సేకరణలో కులం వివరాలు కూడా సేకరించాలని నిర్ణయించారు.

**NSD**

------------------------

**JAISHANKAR**

ప్రపంచ రాజకీయాలను స్థిరీకరించడానికి భారత్, ఫ్రాన్స్ కలిసి పనిచేయాలని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. నిన్న పారిస్‌లో ఆ దేశ విదేశాంగ మంత్రి జీన్-నోయెల్ బారోట్‌తో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ జైశంకర్.... ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించడంలో నిరంతర చర్చలు ముఖ్యమైన భాగమని పేర్కొన్నారు.

**S/B – JAI SHANKAR**

**NSD**

------------------------

**PM - GDP**

గత ఆర్థిక సంవత్సరం దేశ జీడీపీ 6.5 శాతంతో పోలిస్తే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.4 శాతంగా వృద్ధి చెందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం నిరంతర పెట్టుబడుల ప్రోత్సాహం, డిమాండ్ ఆధారిత విధాన చర్యల వల్లే - ఈ వృద్ధి దృక్పథం సాధ్యమవుతోందని ప్రధానమంత్రి అన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉత్పాదక ప్రోత్సాహకాలు, డిజిటల్ పబ్లిక్ గూడ్స్, వ్యాపారం సులభతరం చేయడం వంటి రంగాలలో చేస్తున్న ప్రయత్నాలు సంపన్న భారతదేశం అనే లక్ష్యాన్ని సాకారం చేయడానికి సాధ్యమవుతుందని మోదీ పేర్కొన్నారు.

**NSD**

**------------------------**

**UN – US PREZ**

యునైటెడ్ నేషన్స్ జనాభా సంస్థతో సహా పలు అంతర్జాతీయ సంస్థల నుండి వైదొలగుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అమెరికా భాగస్వామ్యం, నిధులను సమీక్షించాలని ఆదేశించిన తర్వాత ట్రంప్ - నిన్న 66 సంస్థలు, ఏజెన్సీలు, కమిషన్లకు అమెరికా మద్దతును నిలిపివేసే కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ సంస్థలు అనవసరమైనవి, వ్యర్థమైనవి దేశ సార్వభౌమాధికారం, శ్రేయస్సుకు ముప్పు కలిగించవచ్చని విశ్వసిస్తున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

**------------------------**

**TEXTILE CONFERENCE**

అస్సాం లోని గువహటి లో జాతీయ జౌళీ మంత్రుల సదస్సు 2026 ఈరోజు నుండి ప్రారంభమవుతుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో వస్త్ర రంగంలో విధానాలు, పెట్టుబడులు, సుస్థిరత, ఎగుమతులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంకేతిక పురోగతుల గురించి చర్చిస్తారు. 2030 నాటికి భారత్ ను ప్రపంచ జౌళి ఉత్పాధక కేంద్రంగా మార్చాలన్నా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు జౌళీ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. "భారతీయ జౌళీ పరిశ్రమ వృద్ధి, వారసత్వం, ఆవిష్కరణ"

అన్న ఇతివృత్తంతో జరుగుతున్న ఈ సదస్సు ఎగుమతుల పెంపు, ఉపాధి కల్పన, సమగ్ర అభివృద్ధిలపై దృష్టి సారిస్తుంది. ఈ సమావేశానికి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల జౌళి శాఖ మంత్రులు, సీనియర్ అధికారులు హాజరవుతారు.

**NSD**

**-----------------------**

**America's Foreign Agents**

గత ఏడాది ఏప్రిల్‌లో పహల్గామ్ దాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్‌ను - తీవ్రంగా కలవరపరిచింది. పాకిస్థాన్ - అమెరికా సహాయం కోరిందని, ప్రతిగా అమెరికా మరిన్ని పెట్టుబడులు, ప్రత్యేక సహాయం అందిస్తామని ప్రతిపాదించింది. ఈ ఆపరేషన్ సమయంలో, పాకిస్థాన్ దౌత్యవేత్తలు, రక్షణ అధికారులు - ఇమెయిళ్ళు, ఫోన్ కాల్స్ వ్యక్తిగత సమావేశాల ద్వారా పలువురు అమెరికా అధికారులు, మధ్యవర్తులు, అమెరికా మీడియాను 50 కంటే ఎక్కువ సార్లు సంప్రదించినట్లు తెలుస్తోంది.

**NSD**

**-----------------------**

**PM - AGNIVESH AGARWAL**

వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ కుమారుడు అగ్నివేష్ అగర్వాల్ మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి బలం ధైర్యం లభించాలని మోదీ ప్రార్థించారు.

**NSD**

**-----------------------**

**IMD WEATHER**

రాజస్థాన్, హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఢిల్లీలో ఈరోజు దట్టమైన పొగమంచు కమ్ముకుంటుందని పేర్కొంటూ.. భారత వాతావరణ శాఖ నారింజ రంగు హెచ్చరిక జారీ చేసింది. ఈశాన్య రాష్ట్రాలు, బీహార్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో కూడా ఇంటువంటి పరిస్థితులే ఉంటాయని కూడా పేర్కొంది. ఇలా ఉండగా ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, అస్సాంలలో తీవ్ర చలిగాలులు, మంచు తుఫానులు ఏర్పడవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. తమిళనాడు, పుదుచ్చేరి,

కేరళ, మాహే, కారైకల్‌లలో ఆదివారం వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, అస్సాంలలో తీవ్ర చలి పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------

**ISRO - PSLV C62**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఈనెల 12న PSLV C62 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తుంది. ఆంధ్రప్రదేశ్, శ్రీహరికోట లోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈనెల 12వ తేదిన ఉదయం 10 గంటల 17 నిమిషాలకు ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించబోతోందని సామాజిక మాధ్యమ పోస్టులో ఇస్రో తెలియజేసింది. ఈ ఉపగ్రహం రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ DRDO వ్యూహాత్మక ప్రయోజనాల కోసం రూపొందించబడింది. ఈ ప్రయోగం ద్వారా భారత్, ఇతర దేశాలకు చెందిన 18 సహ ఉపగ్రహాలను కూడా అంతరిక్షం లోకి పంపనున్నారు.

**NSD**

---------------------------

**J&K-OPERATION**

జమ్మూ కాశ్మీర్‌లో, కతువా జిల్లాలోని ఒక అడవిలో దాగిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ఈ ఉదయం గాలింపు చర్యలను తిరిగి ప్రారంభించాయి. ఈ ఘటనలో భద్రతా సిబ్బందిలో ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. జమ్మూ కాశ్మీర్ పోలీసుల ప్రత్యేక చర్యల బృందం, ఇతర భద్రతా బలగాలు సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్‌ను నిన్న సాయంత్రం బిల్లవార్ ప్రాంతంలోని కహోగ్ గ్రామంలో ప్రారంభించగా, అది ఎన్‌కౌంటర్‌కు దారితీసింది. ఈ ఉదయం ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలను తిరిగి ప్రారంభించారు. దట్టమైన అడవిలో దాక్కున్న ఉగ్రవాదులను పట్టుకోవడానికి అదనపు బలగాలను రప్పించడంతో పాటు వైమానిక నిఘా కూడా ఏర్పాటు చేశారు.

**NSD**

---------------------------

Documents released under America’s Foreign Agents Registration Act show

that India's Operation Sindoor after Pahalgam attack in April last year had shaken Pakistan. It said the Pakistan pleaded with the United States for help, even offering more investments, special access and critical minerals in exchange. Pakistani diplomats and defence officials reached out more than 50 times over emails, phone calls and in-person meetings to several US officials and intermediaries and even the US media amid the Operation.

**<><><>**

The Centre has issued the notification for the first phase of Census of India 2027. Houselisting operations will be conducted between 1st April and 30 September this year across all States and Union Territories, during a 30-day period specified by each State/UT. The notification issued by Home Ministry stated that provision for self-enumeration will be available for a period of 15 days prior to the commencement of house-to-house houselisting, as per the schedule notified by each State/UT.

**<><><>**

Prime Minister Narendra Modi has said that India's "Reform Express" continues to gain momentum, as country's GDP is estimated to grow at 7.4 percent during current fiscal, compared to 6.5 percent during last financial year. Reacting to the figures, the Prime Minister said that the growth outlook is being driven by the NDA government's sustained investment push and demand-led policy measures. In a social media post, Mr Modi said, efforts across infrastructure development, manufacturing incentives, digital public goods and ease of doing business are aimed at realising the vision of a prosperous India.

**<><><>**

External Affairs Minister S Jaishankar has said that India and France must work together to stabilise global politics as the world is witnessing a fractious geopolitical environment. He made the remarks during a meeting with his French counterpart Jean-Noel Barrot in Paris yesterday. Dr Jaishankar stated that continuous conversation is an important part of nurturing the relationship.

**[S/B- JAISHANKAR - 20 SECS]**

**<><><>**

US President Donald Trump announced withdrawal from dozens of international organizations, including the UN's population agency. Trump yesterday signed an executive order stopping US support for 66 organizations, agencies and commissions after ordering a review of American participation and funding.

The State Department said in a statement that the administration believes these institutions are poorly managed, unnecessary, wasteful, or influenced by interests that do not align with US priorities, and may threaten the country's sovereignty and prosperity.

**<><><>**

**NEELAM::CR DP-I 08.01.2026**

**J&K-OPERATION**

In Jammu and Kashmir, the security forces resumed the search operation in the morning today to track down terrorists hiding in a forest in Kathua district, where one security person suffered a minor injury. Akashvani Jammu Correspondent reports that the joint action by the Special Operations Group (SOG) of J&K Police and other security forces was launched at Kahog village in Billawar area last evening, leading to an encounter. The search operation to track down the hiding terrorists has been resumed after a night-long cordon. The searches are being conducted in the Dhanu Parole-Kamadh nallah area. Additional forces have been called in, along with aerial surveillance, to pin down the terrorists hiding in the dense forest. IGP, Jammu Zone, Bhim Sen Tuti, said in a post on X, "Despite darkness, thick vegetation and treacherous terrain, the SOG is relentlessly engaging the terrorists.

**N.GULSHAN RAINA/ JAMMU/ MAIL/1040**

**SHUKLA MP-I 08.01.2026**

**IMD WEATHER**

India Meteorological Department, IMD has issued orange colour warning for dense to very dense fog in Rajasthan, Haryana, Chandigarh, Punjab and Delhi today. Similar conditions will also prevail at isolated places over North Eastern states, Bihar, Himachal Pradesh, Jammu-Kashmir, Madhya Pradesh, West Bengal, Uttar Pradesh and Uttarakhand. Meanwhile,The Met Department has forecast Cold wave and Ground Frost conditions over Chhattisgarh , Jharkhand and Odisha, Assam. The Weather Agency has also predicted heavy rainfall in places over Tamil Nadu, Puducherry, Kerala, Mahe and Karaikal till Sunday. The Met Department has forecast Cold wave and Ground Frost conditions over Chhattisgarh, Jharkhand and Odisha, Assam.

**NITIKA/0702**

**NEELAM DP-I 08.01.2026**

**PM - AGNIVESH AGARWAL**

Prime Minister Narendra Modi today expressed grief over the demise of Agnivesh Agarwal, son of Vedanta Group Chairman Anil Agarwal. In a social media post, Mr Modi prayed for his family to find continued strength and courage.

**<><>NITIKA/1019 HRS**

**NEELAM DP-I 08.01.26**

**PM SOMNATH SWABHIMAN PARV**

Prime Minister Narendra Modi has said that the Somnath Swabhiman Parv is beginning from today. The year 2026 marks one thousand years since the first attack on Somnath took place in 1026. In a social media post, Mr Modi added that this year, the nation marks 75 years of the historic 1951 ceremony when the doors of rebuilt Somnath Temple were opened in the presence of the then President Dr. Rajendra Prasad. He said that the historic observance recalls the resilience and unwavering faith associated with one of India's most revered pilgrimage sites.

Meanwhile, the Prime Minister has also shared some pictures from his previous visits to Somnath. He urged people to share their experiences using #SomnathSwabhimanParv. Furthermore, he said that Somnath Swabhiman Parv is about remembering the countless children of Bharat Mata, who never compromised with their principles and ethos.

**NITIKA/ ANKIT/ 1011 HRS**